
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 10 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





నేడు కందుకూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు:ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10 తేదీన శనివారం కందుకూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడునని ప్రిన్సిపల్ మస్తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించనున్నారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ కె. మస్తానయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సి. విజయ వినీల్ కుమార్ తెలియజేశారు.వివరాలకు సంప్రదించగల ఫోన్ నంబరులు: 9550595228, 7989668732.సంప్రదించాలని కోరారు.



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

'వేమిరెడ్డి'ని వైసిపి వదులుకుంటుందా..!

..పార్టీ నేతలకు దూరంగా విపిఆర్ ..ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకులాట

వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పట్టు వీడడం లేదు. నెల్లూరు నగర అభ్యర్థి విషయంలో పార్టీ అధిష్టానం వ్యవహరించిన తీరుతో మనస్థాపం చెందిన ఆయన కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ నేతలకు అందుబాటులో లేరని తెలుస్తోంది. ఢిల్లీ పార్లమెంట్ సమావేశానికి వెళ్లిన ఆయన అటు తరువాత విదేశాలకు వెళ్లారని తెలుస్తోంది. ఈ విషయంపై ఆయన, ఆయన సిబ్బంది ఏమీ మాట్లాడడంలేదు. వైసిపి అధిష్టానం తీరు చూస్తే విపిఆర్‌ను వదిలించుకోడానికే ఎక్కువ అవకాశం ఉన్నట్లు తెలిసింది. విపిఆర్ మాత్రం పట్టు వీడలేదని తెలుస్తోంది.ఆయన రాష్ట్రానికి వచ్చిన తరువాతే ఏమైనా జరగవచ్చునని తెలుస్తోంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మెల్లగా వైసిపికి దూరమవుతున్నట్లు కనిపిస్తోంది. నెల్లూరు నగర అభ్యర్థి ఎంపికలో విషయంలో కనీస సమాచారం ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురైన ఆయన అప్పటి నుంచి పార్టీ కార్యాక్రమాలకు దూరమయ్యారు. తొలుత ఆయనకు ఎంపి అభ్యర్థిగా పోటీచేయడం ఇష్టం లేకపోయినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా పిలిచి మాట్లాడడంతో ఆయన పోటీకి అంగీకరించారు. అప్పటి నుంచి తాను ఎంపిగా పోటీచేస్తు న్నానని, అందరూ సహకరిం చాలని ప్రచారం చేసుకుం టున్నారు. పార్టీలోని విభేదాలను చక్కపెట్టే ప్రయత్నాలు చేశారు. తాను ఎంపిగా గెలిచినా , గెలవకా పోయినా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందుకే తాను పోటీ చేస్తున్నానని గట్టిగా చెప్పారు. ఇదే కాకుండా ఆయన ఎన్నికల కోసం ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. పక్కా వ్యూహంతో ప్రచారంలోని ఆయనకు ఒక్కసారిగా అధిష్టానం షాక్ ఇచ్చింది. కనీస సమాచారం ఇవ్వకుండా అభ్యర్థులను ఎంపిక చేయడంతో ఆయన ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే ఆయన పార్టీకి దూరమయ్యారని సమాచారం. ఈ విషయంలో జిల్లా నాయకులు ఎవరూ ఆయనతో మాట్లాడడం లేదు. ఏం జరుగుతుందో చూడాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారు..



రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

'వేమిరెడ్డి'ని దూరం చేసుకుంటున్నారా..?

వైసిపికి ఆర్థికంగా బలమైన నేతగా ఉంటూ, ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన ఆయన అందరిని కలుపుకుపోతున్నారు. గతంలో టిడిపిలో చేరాలని ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టడంతో ఆపార్టీ నేత లకు మింగుడుపడడం లేదు. రాష్ట్రంలో విపిఆర్‌కు పార్టీలో సముచిత స్థానం ఇచ్చారని, ఆయన సతీమణికి టిటిడిలో పదవులిచ్చారని, ముఖ్యమంత్రిని నేరుగా కలిసే వ్యక్తుల్లో ఆయన ఒకరని చెబుతున్నారు. అలాంటి వ్యక్తి చిన్న చిన్న విషయాలను అలగడమేమిటని అంటున్నారు. ఈ విషయం జరిగినప్పటి నుంచి ఎవరూ ఆయనతో మాట్లాడినట్లు లేదు. పార్లమెంట్ సమావేశానికి వెళ్లడం, ముఖ్యమంత్రి కార్యాయలం ను ంచి పిలుపురాకపోవడంతో ఆయన పట్టించుకోవడం లేదు. పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యక్రమాలను దూరం పెట్టారు. జిల్లా నేతలకు ఎవరికీ ఆయన అందుబాటులో లేరు. ఎంపిగా పోటీచేయడానికి సిద్ధంగా లేరని తెలుస్తోంది. పోటీ చేయకుండా పార్టీలో కొనసా గుతారా, లేదా పార్టీకి దూరమవుతారా అనే సందేహాలున్నాయి. వైసిపి మాత్రం ఉంటే ఉండండని, లేదంటే పోండనే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. సిఎం నేరుగా పిలిచి మాట్లాడితే తప్ప సమస్య పరిష్కారం అయ్యేలా కనిపించడం లేదు. నెల్లూరు నగర అ భ్యర్థిని మార్పుచేస్తే ఏమైనా సర్దుకుం టారా అనే సందేహం అందరిలో ఉంది. పార్టీ మారుతారనే ప్రచారం సాగుతోంది. కొద్ది రోజుల్లో ఈ వివాదానికి తెరపడనుంది.



బీరువా తెరచి పరిశీలించిన అధికారులు

'నారాయణ' పై ప్రభుత్వం కన్ను..!

నగదు డ్రంప్ అంటూ హడావుడి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, నెల్లూరు నగర టిడిపి అభ్యర్థి పి. నారాయణ కదలికలపై ప్రభుత్వం కన్నేసింది. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఆర్థిక సహకారం అందిస్తున్నారని, పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీలో నగదు డ్రంప్ చేశారనే ప్రచారంతో శుక్రవారం నారాయణ మెడికల్ క్యాంపు కార్యాలయంలో పోలీసులు, మెడికల్ అండ్ డ్రగ్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. పోలీసుల సహకారంతో పెద్ద ఎత్తున తరలొచ్చిన వారితో ఆ ప్రాంతమంతా హడావుడి కనిపించింది. మూడు గంటల పాటు అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. నారాయణ హైదరాబాద్ వెళ్లగా ఆయన సతీమణి రమాదేవిని పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఇళ్లు, కార్యాలయంలో వివిధ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇటీవల ఎన్నికల కోసం నారాయణ ఇతరుల నుంచి కొంత మొత్తంలో నగదు రుణంగా తీసుకున్నట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో నగదు తీసుకోవడంతో ఎవరో పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లాలోని 50 మంది పోలీసులు ఒక్కసారిగా నారాయణ క్యాంప్ కార్యాలయంలోకి వెళ్లారు. డ్రగ్స్ అధికారులు అక్రమంగా మందులున్నాయనే తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి దొరకలేదని తెలిసింది. పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు, కార్యకర్తలు కాలేజీ వద్దకు చెరుకొని ప్రశ్నించారు. ప్రభుత్వ పోత్సహంతోనే ఇలా దాడులు నిర్వహించారని ఆరోపణలు చేశారు.

కంటైనర్ టెర్మినల్ మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్‌ను మూసివేస్తూ (మరో ప్రాంతానికి తరలిస్తూ) తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 'కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ మూసివేత దుర్మార్గం' అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ తరలిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల వేల మంది ఉద్యోగ , ఉపాధి కోల్పోతారన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో అనేక కుటుంబాలు జీవన భృతిని పరోక్షంగా కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు గురవుతారన్నారు. ఎంతో మందికి జీవనాధారమైన కంటైనర్ టెర్మినల్‌ను మూసివేసి ఈ ప్రాంత ప్రజల అనారోగ్యానికి పరోక్షంగా కారణమవుతు, వాతావరణ కాలుష్యానికి ప్రధాన కారణమయ్యే బొగ్గు, బూడిద ఐరన్ బోర్ లాంటి వాటిని ఎగుమతి దిగుమతులను ప్రోత్సహించడం ఎంత వరకు న్యాయమన్నారు. కార్పొరేట్ శక్తులకు ఆర్థికంగా లాభం చేకూరే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణాయాల వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడటమే కాకుండా, జిల్లా అభివృద్ధిని అడ్డుకున్నట్లుగా భావించాల్సి వస్తుందన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలింపు కారణంగా పోర్టుకు దగ్గరలో నిర్మించిన గోదాములు కోల్డ్ స్టోరేజ్ నిరుపయోగం అవుతాయని, హోటల్స్ ,చిల్లర దుకాణాలు, అద్దె దుకాణాలు, గృహాలు వ్యాపారస్తులు, తమ వ్యాపారాలను కోల్పోతారని పేర్కొన్నారు. పోర్టులోని 14 వృక్తులను బొగ్గు ఐరన్ బోర్ ఎరువులను హ్యాంగ్ చేయడం వలన కాలుష్యం పెరిగి చుట్టుపక్కల గ్రామాల్లో నివాసాలు ఉండే పరిస్థితి లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో పలు దశల్లో ఆందోళణ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ తరలింపును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12వ తారీఖున కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పందన రాని పక్షంలో ఫిబ్రవరి 14వ తేదీ కార్మిక ప్రజాసంఘాల స్వతంత్ర సంస్థల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాంబాబు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వి.చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, కృష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్‌వాజ్, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనాబేగం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

భూమి పరిశీలన

ప్రజాశక్తి-ఉలవపాడు: కందుకూరు సబ్ కలెక్టర్ విద్యా ధరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కె.రాజు పాలెం గ్రామంలో సర్వేనెంబర్ 304 లో39.62 ఎకరాల భూమి అని బాధ్యతలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తహశీల్దార్ కె.రవిబాబు శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు గ్రామంలో 218,219 కేంద్రాలను ఆయన పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఆయన అంట మండల సర్వేర్ శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి సిబ్బంది తదితరులున్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :చిన్నారులు, కిశోర బాలల మెరుగైన ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక పొదలకూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన కలెక్టర్, నులిపురుగుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను, మాత్రల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత నివారణ, బరువు తగ్గడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 16న మరొకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాత్రలు వినియోగించాలన్నారు.ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం టాబ్లెట్, 2-19 మధ్య వయసుగల వారికి ఒక మాత్ర అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రను నమిలి చప్పరించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, హెచ్ఎం జ్యోతిర్మయి, డిప్యూటీ డిఇఒ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ సుధీర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దీపకళ, జయశ్రీ, విజయ తదితరులు పాల్గొన్నారు.



మాత్రను మింగిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు:నేటి ఆధునిక సమాజంలో, జీవన విధానంలో ఆహారపు అలవాట్లు కారణంగా పిల్లల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉందని, ఇందు నిమిత్తం సి.పి అండ్ పి.హెచ్.పి వెల్ఫేర్ అసోసియేషన్ నులిపురుగుల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంత అభినందనీయమని జి జి హెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. కష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో పి.హెచ్.పి ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో అవగాహన సదస్సు, మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.వార్మింగ్ నిర్మూలనలో పీ.హెచ్.పీల పాత్ర ఎంతో అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయని, కలుషిత ఆహారం, ఈగలు వాలిన తిండిబండారాలు, దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడంవల్ల, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన ద్వారా, కాళ్లకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా, ఆకుకూరలు, కాయకూరలు, పండ్లు, వంట సరుకులు శుభ్రమైన నీటితో కడగకపోవడం వల్ల వ్యాపిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, శేషు స్కూల్ కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు, రసూల్, విశ్రాంత ఎస్ఐ సుధాకర్, జిల్లా పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు: జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు చిన్నారులు అందరికీ స్థానిక అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగులు నివారణ మాత్రలు వైద్య సిబ్బంది మింగించారు. సుమారు 6,900 మంది చిన్నారులకు శుక్రవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాత్రలను పంపిణీ చేశారు.శుక్రవారం మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో 45 అంగన్వాడీ కేంద్రాలల్లో,47 ప్రభుత్వ పాఠశాలల్లో,ఆరు ప్రయివేటు పాఠశాలల్లో 6284 మంది పిల్లలకుగాను 5934 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు.వైద్య సిబ్బంది సహకారంతో 96.5 శాతం పూర్తి చేశామని మిగిలిన విద్యార్థులకు ఈనెల 16వ తేదిన మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ రమేష్ చెప్పారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ రమేష్ విద్యార్థులకు నులిపురుగు మాత్రలను వేశారు.కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ అనురాధ,సిహెచ్ఒ శ్రీనివాసులు,మొగిలిచర్ల ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు, కె.కొండయ్య, ఎఎన్ఎంలు కోమలి, పార్వతి పాల్గొన్నారు.



మాత్రలు మింగిస్తున్న దృశ్యం

పోటీకి నేను సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశిస్తే ఎక్కడ నుంచి అయినా ఎంఎల్ఎగా పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం జర్నలిస్ట్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నేత పవన్ కళ్యాణ్ ఆశయ బాటలో నా ప్రయాణం కొనసాగు తుందన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. మాట తప్పని మడం తిప్పనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నేతలు టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇప్పటివరకు ఇవ్వకుండా పోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. పేదల సొంత ఇంటి కల, కల గానే మిగిలిపోయిందన్నారు. ఈ పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పం పవన్ కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలని జనసేన తోనే నా ప్రయాణమని వెల్లడించారు, మా నేత ఆదేశిస్తే ఎన్నికల బరిలో కి దిగేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు .జిల్లా ప్రజలు వైసిపి నిరంకుశ పాలనను అర్థం చేసుకున్నారని, జిల్లా జనసేన నేతలు, కార్యకర్తలు కొద్దికాలంలోనే ప్రజలకు చేరువయ్యారన్నారు. అందరు ఆశీస్సులతో జనసేన ను బలంగా చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు.వైసిపి అన్యాయనికి వ్యతిరేకంగా ఈనెల 10న మినర్వా గ్రాండ్ నుంచి వెంకటేశ్వరపురం టిడ్కో హౌసెస్ వరకు మహాధర్నా ను జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు పార్టీలకతీతంగా లబ్ధిదారులు కూడా వచ్చి ఈ ధర్నాను విజయవంతం చేయాలని పిలుప ునిచ్చారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కారంపొడి కృష్ణారెడ్డి, యువత జిల్లా అధ్యక్షులు ఈగ సురేష్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్, జనసేన మహిళా నాయకురాలు నాగరత్నం, జనసేన గుడి హరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జానీ మాస్టర్

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శిక్షణ అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్స్ అందరూ ప్రిసైడింగ్ ,పోలింగ్ అధికారులకు మంచి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ఎన్. బాపిరెడ్డి చెప్పారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల వ్యయం తదితర అంశాలపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి ఎన్నికల ప్రవర్తన నియమావళిని గురించి పూర్తి స్థాయిలో తెలుసుకోవాలన్నారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ చిరంజీవి, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.తిరుపతియ్య, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కందుకూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణంలో నిరంతరంగా కొనసాగిస్తున్న బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజాదరణ లభిస్తోంది. ఏ ఇంటికి వెళ్లినా, ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ మద్దతు తెలియజేస్తున్నారు. 28వ వార్డు పంచాయతీరాజ్ ఆఫీసు, బలిజపాలెం ప్రాం తాలలో ఇంటింటికి తిరు గుతూ భవి ష్యత్తుకు గ్యారెంటీ కరప త్రాలు పంచారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పాలంకి ప్రసాద్, సవిడిబోయిన వెంకటకృ ష్ణ, దారం విజయకుమార్, మేడా నరసిం హారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.






పంటను పరిశీలిస్తున్న దృశ్యం

శనగ పంట పరిశీలన

ప్రజాశక్తి-లింగసముద్రం

మండలంలోని రాళ్ళపాడు గ్రామంలో సాగులోని శనగ పంటను కందుకూరు వ్యవ సాయ సహాయ సంచాలకులు అనసూయ పరిశీలించారు.శుక్రవారం మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ తో కలిసి పంటను చూసి రైతులతో మాట్లాడి పలు సూచనలు, సలహలిచ్చారు.అందరూ తప్పని సరిగ్గా ఈ క్రాప్ చేయించుకోవాలని వివరించారు.ఈ క్రాప్ చేయడం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలు పాటు ఇతర వాటికి అర్హత పొందుతారని ఎడిఎ అనసూయ చెప్పారు.అంతక ముందు రికార్డులను తనిఖీ చేసి త్వరగా ఈ క్రాప్ పూర్తి చేయాలని చెప్పారు.కార్యక్రమంలో పెంట్రాల వ్యవసాయ సహయకురాలు యు.రేణుక, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

కంటైనర్ టెర్మినల్ తరలిపోదు అదే జరిగితే నేను పోరాటం చేస్తా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ తరలిపోతోందని ప్రచారం జరుగుతోందని ఇందులో వాస్తవం లేదని, ఒక వేళ అదే జరిగితే తాను పోరాటం చేస్తానని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోర్టును పూర్తి చేశారన్నారు. కంటైనర్ టెర్మినల్‌కు చెందిన కొందరు ఉద్యోగులు తనకు వినతి పత్రం ఇచ్చారని, ఆదానికి చెందిన ఎన్నూరు పోర్టుకు వెజిల్స్ డైవర్ట్ చేసే అవకాశం ఉందని ఉద్యోగులు చెప్పారన్నారు. విషయం తెలిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం దష్టికి తీసుకెళ్లానని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై దష్టిపెట్టిందని, యాజన్యం కూడా సానుకూలంగా స్పందించారన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమస్యను పక్కన పెట్టి తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు విషయం గ్రహించాలని, కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ తరలిపోలేదని, కొంత ఎగుమతులు దిగుమతులు తగ్గిన విషయం వాస్తవమేనన్నారు. పోర్టు నుంచి ఎగుమతులు, దిగుమతులు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఒక వేళ ఆరోపణలు నిజమైతే తాను పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. వారం పది రోజుల్లో వెజల్స్ వచ్చే అవకాశాలున్నాయన్నారు.

రామాయపట్నం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

.. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక ఆందోళన ..ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి హెచ్చరిక

ప్రజాశక్తి-గుడ్లూరు

రామాయపట్నం పోర్టు నిర్మాణానికి సహకరిస్తామని చెప్పిన కర్లపాలెం వాసులకు 2021లో ఇచ్చిన హామీలన్నీ తుంగలోతొక్కిన అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రెండు రోజుల తర్వాత నిర్వాసితులకు అండగా నిరవధికంగా ఆందోళన చేపడుతామని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట. మహీధర రెడ్డి పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రామాయపట్నం పోర్టు వద్ద కర్లపాలెం నిర్వా స్థితులు చేస్తున్న నిరవధిక ఆందోళన శుక్రవారం ఐదవ రోజుకు చేరింది. నిర్వాసితుల వద్దకు కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, పోర్టు ఎం.డి ఐవి రెడ్డిలు వచ్చి నిర్వాసితులతో మాట్లాడారు. ప్రభుత్వం తరఫున లక్ష రూపాయలు ఇస్తామని ఆందోళన విరమించమని కోరారు. ప్యాకేజీ 9.91 లక్షలకు , మూడు రెట్లు కలిపి చెల్లిస్తే ఆందోళన విరమిస్తామని, ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ ఆందోళన లో కర్లపాలెం నిర్వాసితులతో పాటు సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

మత్స్యకారుల కోసం నిరాహార దీక్ష చేస్తా

శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు

రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి నిరాహారదీక్ష చేస్తానని కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రకటించారు. రామాయపట్నం పోర్టు సమీపంలో ధర్నాలు చేస్తున్న కర్లపాలెం మత్స్యకారులను ఉద్దేశించి శుక్రవారం ఆయన మాట్లాడారు. ఆదివారం నుంచి మత్స్యకాదులు నిరాహార దీక్షలు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ దీక్షలకు గుడ్లూరు మండల పరిషత్ అధ్యక్షుడు పులి రమేష్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. దీక్షల ప్రారంభమైన మర్నాడు తాను కూడా నిరాహార దీక్షకు కూర్చుంటానని చెప్పారు. నిరాహారదీక్షలకు మద్దతుగా పెద్ద ఎత్తున జనం తరలిరావాలని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి మత్స్యకారులు ఇప్పటివరకు శాంతియుత ఆలోచనతో పయనిస్తున్నారు. మత్స్యకారుల ఆలోచన మరో విధంగా మారేలా వ్యవహరించవద్దని పోర్టు అధికారులకు సూచించారు. నిరాశ్రయులకు అధికారులు ఇచ్చిన హామీలను కర్లపాలెం బాధితుల విషయంలో అమలు జరపడం లేదన్నారు. న్యాయమైన కర్లపాలెం మత్స్యకారుల డిమాండ్లను అధికారులు వెంటనే అమలు చేయాలని కోరారు. పోర్టు పనులు వేగంగా జరిగితే అంతా తమ గొప్పేనని భుజాలు చరుచుకోవడం నిర్వాసితుల ఆందోళనలు, నిరసనల వల్ల పనులు మందగిస్తే మరొకరిపై తోసి వేయడం అధికారులకు అలవాటుగా మారిందని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం అసమర్థతల వల్లనే మత్స్యకారులు ఇక్కట్ల పాలవుతున్నారని తెలిపారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

వృత్తి విద్యతో పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9,10 తరగతుల విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా వత్తివిద్యా కోర్స్ అప్పరల్ అండ్ మేడ్ అప్స్ ట్రేడ్ స్కిల్ డెవలప్ మెంట్ కి సంబంధించి కందుకూరులోని విజయ హ్యాండ్లూమ్స్ ను శుక్రవారం సందర్శించారు. పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించడానికి విద్యార్థినులు పరిశ్రమను సందర్శించి ఎంబ్రాయిడింగ్ వర్క్స్, జిగ్ జాగ్ హ్యాండ్లూమ్ యూనిట్‌ను పరిశీలిం చారు. కార్యక్రమంలో హెచ్ ఎం.కె ద్వారకా రాణి ,వైస్ ప్రిన్సిపల్ పార్వతి , ఒకేషనల్ ట్రైనర్ ఎన్ లక్ష్మి కాంత, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమాభివృద్ధికి చిరునామా జగనన్న పాలన

- వెన్నవాడ విజయీభవ యాత్రలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని, ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రతి గ్రామాభివృద్ధిలో మార్పు జరిగిందని, సంక్షేమాభివృద్ధి మరింతగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మండలంలోని వెన్నవాడ గ్రామంలో శుక్రవారం ఎంఎల్ఎ విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి జగనన్న పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ సారథిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి నుంచి వెన్నవాడ వరకు రూ.2.91 కోట్లతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా రూ.35లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లినిక్, రూ.17.67లక్షలతో మిల్క్ చిల్లింగ్ సెంటర్‌తో పాటు రూ.13 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైయిన్ల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరి సంక్షేమాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తారని, ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం తపించే సంక్షేమ పథకాలను అందజేశారని, ఒక్క వెన్నవాడ గ్రామంలోనే సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ.7.09కోట్ల నిధులను అందచేయడం జరిగిందని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని కళ్లారా చూసిన ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన సంస్కరణలతో పాటు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశాల కారణంగా వెన్నవాడ గ్రామంలో 185మంది రైతులకు మేలు జరిగిందన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర భవిష్యత్తు అని జగనన్న నమ్మిన సిద్ధాంతంతో చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కావడంతో 52మంది రైతులకు 112.5 ఎకరాలు, సర్వే ఇనాం ద్వారా 46మంది రైతులకు 36ఎకరాలు, సాదాబైనామా 43మంది రైతులకు 12ఎకరాలు, 45మంది రైతులకు నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 23.4 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. జలకళ పథకం ద్వారా 42బోర్లు ఏర్పాటుకు రూ.17లక్షలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వెన్నవాడ గ్రామంలో రూ.15.22 లక్షల అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 2.05 లక్షల అభివృద్ధి పనులను నిర్వహించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ జగనన్నను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలందరి ఆశీర్వాదంతో 151 స్థానాలు అందించారని, ఇచ్చిన హామీలను, చెప్పిన మాటలకు కట్టుబడి ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన జగనన్నకు ఈ సారి 175కు 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించి బహుమతిగా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి.హెచ్ ఆదిశేషయ్య, రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, డాక్టర్ ప్రణీత్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ముఖ్య, వైసిపి ఎంపిపి కంభంశెట్టి ప్రమీల, నాయకులు సుబ్బారావు, విజయభాస్కర్‌రెడ్డి, వడ్లకొండ సర్పంచ్ మామిడూరు నరసింహులు, జగన్నాథం ప్రసాద్, ఎంపిడిఒ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వడంపై హర్షం



ప్రజాశక్తి-కావలి రూరల్ : భారత హరిత విప్లవానికి ఆద్యుడు నూతన వరివంగడాల సృష్టికర్త వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న హరిత విప్లవానికి బాటలు వేసిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారం భారతరత్న శుక్రవారం ప్రకటించడం గర్వకారణమని ఏపి రైతుసంఘం జిల్లా నాయకులు బదిలేపల్లి వెంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పేర్కొన్నారు. ఎంఎస్ కు భారతరత్న రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

బొద్దుకూరు పిచ్చయ్యకు డాక్టరేట్ ప్రదానం




ప్రజాశక్తి-కావలి : సోషల్ సర్వీస్‌లో యాక్టివ్‌గా ఉంటున్న కావలి పట్టణం ముసునూరుకు చెందిన బొద్దుకూరు పిచ్చయ్యకు హోప్ ద లాజికల్ యూనివర్సిటీ వారు గౌరవాన్స్ అవార్డ్ కేర్ మని 2024 పేరుతో హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ తన సోషల్ సర్వీస్‌ను గమనించి తనకు డాక్టరేట్ అందజేసిన హోప్ ద లాజికల్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. పిచ్చయ్యకు డాక్టరేట్ వచ్చిన విషయం తెలుసుకున్న ఆయన స్నేహితులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జలజీవన్ మిషన్ పనులు పూర్తికి చర్యలు



ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి మండల పరిధిలో ఆగిపోయిన జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్.డబ్ల్యు.ఎస్ డిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం కావలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎపిఎం కాంతారావు అధ్యక్షతన జలజీవన్ మిషన్ పథకంపై మండల పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందికి, పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డబ్ల్యుఎస్ డిఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు వందశాతం పూర్తి చేసే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఏర్పాటుచేసే గ్రామ జలసంఘాల ద్వారా పనులు చేయనున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ ఎ.వి.మోహన్ రావు, ఆర్.డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ చైతన్య, ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, మండల పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, పొదుపు లీడర్లు పాల్గొన్నారు.

'మన్నేటి'కి ఘన సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గం మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా జనసేన కలిగిరి మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు కమతం శ్రీను, పొన్నం నాగేశ్వరరావు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మన్నేటి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు టిడిపి – జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నిలబడే ఎంఎల్ఎ అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావు గెలుపునకు జనసేన నాయకులు కృషి చేయాలని జనసేన నాయకులను కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉదయగిరి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆగిన అభివృద్ధి జనసేన, టిడిపి కూటమి అభ్యర్థి వల్లే సాధ్యమన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన సత్తాను చాటాలన్నారు. రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వం అవసరం ఎంతైనా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

ప్లేస్‌మెంట్‌లో 113మంది ఎంపిక



ప్రజాశక్తి-కావలి : స్థానిక ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో శుక్రవారం చెన్నయ్ బేస్డ్ కంప్యూటర్స్ ఇ.ఒ.ఎస్. గ్లోబల్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో 113మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఎంపిక కోసం మొత్తం 250మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో అర్హులను ఎంపిక చేయడం జరిగిందని సదరు కంపెనీ ప్రతినిధులు రాజేష్, మస్తాన్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరోస్పాండెంట్ జి.రాజ్‌కుమార్ చౌదరి అభినందించారు. 113మందికి ప్రిన్సిపల్ టి.ఉమ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలను అరికట్టాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : అసాంఘిక కార్యకలాపాలు ఆకతాయిలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైసిపి యూత్ వింగ్ నాయకులు షేక్ గాజుల షర్ఫుద్దీన్ శుక్రవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొందరు ఆకతాయిలు చేస్తున్న అసాంఘిక కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించాలని అటువంటి వారిపై చర్యలు చేపట్టాలని ఉదయగిరి పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాత పొదుపు కార్యాలయం మరికొన్ని ప్రాంతాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు గురికావడం సాయంత్రం వేళలలో అమ్మాయిలపై ఆకతాయల బెడద ఎక్కువవుతున్నాయని అందుకు ప్రధాన కూడలలో ఇలాంటి ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

పొగాకు పంటపై రైతులకు అవగాహన



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు అధికారులు, పొగాకు కంపెనీ ప్రతినిధులతో కూడిన రైతు క్షేత్రమిత్ర బృందం డిసిపల్లి, గండ్లవీడు, గుండెమడకల, ఎర్రబల్లి గ్రామాలలోని పొగాకు తోటలను, పొగాకు క్యూరింగ్‌ను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి జి రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు తోటలో మల్లె ఎక్కువగా ఉందని పూత వచ్చే ముందే ప్రతీ రైతు మల్లెను భూమిలో నుండి తీసివేసి భూమిలో ఒక దగ్గర కాల్చి పూడ్చివేయాలని, లేని పక్షంలో మొక్క విత్తనాలు 10 సంవత్సరాలు వరకు భూమిలో ఉండి మొలకెత్తే అవకాశం ఉందని, మల్లి ఎక్కువగా ఉన్న పొలాల్లో పంట మార్పిడి చేయాలన్నారు. పొగాకు పంటకు సిటిఆర్ఐ సూచించిన మందులను తగిన మోతాదు వరకే వాడాలని, ఎక్కువగా వాడడం వల్ల పురుగుమందుల అవశేషాలు వచ్చి కంపెనీలు కొనుగోలు చేయవన్నారు. ఆకురాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని పక్వానికి వచ్చిన ఆకులు మాత్రమే రెల్చాలని, బ్యారెన్‌లో కర్రలు అధికంగా పెట్టరాదని, ప్రతి బ్యారెన్‌కు క్యూరోమీటర్ ఉపయోగించడం వల్ల బ్యారెన్‌లలో అగ్ని ప్రమాదం నివారించవచ్చన్నారు. గ్రేడింగ్ సమయంలో తార్పాలిన్ పట్టలు వాడాలని, దానివల్ల పొగాకులో ఉండే అన్యపదార్థాలను నివారించవచ్చన్నారు. 2023-24 పంట కాలానికి గండ్లవీడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని రైతులతో సమావేశమై పొగాకు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పొగాకు, పొగాకు సూరను బయట అమ్మిన లేదా కొనిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పొగాకు బోర్డు చట్ట ప్రకారం రైతులు పొగాకు నాటును డిసెంబర్ లోపల పూర్తి చేయాలని, తరువాత వేస్తున్న రైతులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జనవరి నుంచి వేస్తే పొగాకు నాణ్యత తగ్గుతుందని దానివల్ల పొగాకు మార్కెట్‌పై ప్రభావం చూపుతుందన్నారు. పొగాకు బోర్డు సీనియర్ గ్రేడింగ్ అధికారి సిద్ధరాజు, ఐటిసి ప్రతినిధి దశరథ రామిరెడ్డి, జి.పి.ఐ. ప్రతినిధి శ్రీనివాస రావు, పి.ఎస్.ఎస్. ప్రతినిధి రామాంజనేయులు, ఎ.ఒ.ఐ. ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్ జగన్నాథ్, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామసభలో తోపులాట

ప్రజాశక్తి-వరికుంటపాడు : అధికార పార్టీలో విభేదాల కారణంగా గ్రామంలో ఎటువంటి పనులు చేపట్టాలన్నా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విరువూరు పంచాయతీలో సర్పంచి ఉమామహేశ్వరి అధ్యక్షతన శుక్రవారం పాలకవర్గ సమావేశం నిర్వహిస్తుండగా అధికార పార్టీలోని ఇరు వర్గాలలో ఒక వర్గం అక్కడికి చేరుకొని పంచాయతీ పరిధిలోని పోరంబోకు భూములకు రిజర్వేషన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌ను డిమాండ్ చేశారు. అది పంచాయతీ పరిధిలో లేదని, దానికి రెవెన్యూ శాఖ మాత్రమే ఇవ్వగలిగే అర్హత ఉందని తెలియజేశారు. ఆ తీర్మానానికి అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వాగ్వాదం కాస్త తోపులాటకు దారి తీసింది. అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరువు వర్గీలకు సర్ది చెప్పి అక్కడి నుండి పంపివేశారు.


మానవహారం చేపడుతున్న ఆశా కార్యకర్తలు

ఆశావర్కర్ల మానవహారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో ఆశావర్కర్లపై పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా ఇందుకూరుపేట మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులతో కలిసి ఆశావర్కర్లు నిరసనగా మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.కె.చాన్‌బాషా మాట్లాడుతూ విజయవాడలో ఆశావర్కర్లపై జరిగిన అరెస్టులపై నిరసనగా రెండురోజులుగా ఆశా వర్కర్లు విధులను బాయ్‌కాట్ చేస్తున్నట్లు తెలిపారు. ఆశ వర్కర్ల కనీస డిమాండ్లను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆశ వర్కర్ల సమ్మెను సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

దారి చూపండయ్యా..!


ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఎంతోకాలం నుంచి ఉంటున్న తమ ఇంటికి పంచాయతీ వారు దారి చూపించి, సిమెంట్ రోడ్డు వేయాలని కొమరిక గ్రామ కాపురస్తులు ముబ్బు వేమయ్య కోరారు. మండలంలోని కొమరిక గ్రామంలో నివాసముంటున్న ముబ్బు వేమయ్య వారి కుటుంబ సభ్యులు శుక్రవారం కొమరిక గ్రామంలో సిపిఎం నాయకులను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు సంబంధించిన ఇంటికి రోడ్డు మంజూరైనా ఆ గ్రామ యజమాని ఆక్రమణలతో పంచాయతీ రోడ్డు పూర్తిగా ఆక్రమణకు గురైందని, ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. తమ ఇంటికి దారిని చూపకుండానే సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నారని వారు వాపోయారు. ఉన్నతాధికారులు తమ ఇంటి వద్దకు వచ్చి దారిని చూపి, ఆక్రమణకు గురైన పంచాయతీ రోడ్డు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు.

నిత్యావసర వస్తువుల వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కాండ్ర గంగినాయుడు కుమారుడు కాండ్ర సతీష్ ఆదరణ కేంద్రానికి రూ.15 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. గత మూడు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమంతప్పకుండా అందజేస్తున్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని కొనియాడారు. సతీష్ నాయుడు, భవాని పాల్గొన్నారు.

రేపు కర్రా పోలయ్య సంతాప సభ

ప్రజాశక్తి-దగదర్తి : మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సిపిఎం సీనియర్ నాయకులు కర్రా పోలయ్య సంతాప సభను నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పెనుబల్లి మధు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మత్స్యకారులకు సేవచేయడం ఆనందకరం

ప్రజాశక్తి-బిట్రగుంట

గంగపుత్రులైన మత్స్యకారులకు అవసరమైన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చేసి, వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమని కావలి టిడిపి ఇన్‌చార్జి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బోగోలు మండలంలో పాత బంగారుపాలెం, అలిచర్ల బంగారుపాలెం, పాత కడపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకార నేతలు, అక్కడి స్థానికులు పట్టణంలోని ముసునూరులో ఉన్న టిడిపి కార్యాలయానికి తరలివచ్చి, అభినందనలు తెలిపారు. పాత కడపాలెం గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్ కొండూరు మురళి టిడిపిలో చేరారు. ఆయనకు కృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులతో బంధుత్వం, బాంధవ్యం, ప్రేమ, అనురాగం, ఆప్యాయత జువ్వలదిన్నె గ్రామం నుండి ప్రారంభమయ్యాయని తెలిపారు. కల్మషం లేని, నిజాయితీగల, ధైర్యవంతులు మత్స్యకారులన్నారు. తమ కష్టాన్ని నమ్ముకొని జీవిస్తూ మత్స్య సంపదను అందిస్తున్న నిజమైన హీరోలని వారిని కొనియాడారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి, దాదాపు రూ.300 కోట్లతో నిర్మిస్తున్న హార్బర్‌కు నేటికీ విద్యుత్, మంచినీరు, రోడ్డు మార్గాల వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు ఈ వైసిపి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. పైగా రాజకీయ కారణాలతో బిల్లులు నిలిపివేసి, ఇబ్బందులకు గురిచేసారని వివరించారు. సమగ్రంగా పూర్తయితే స్థానికంగా వందలకోట్ల రూపాయల వ్యాపారం, మత్స్యకార యువతకు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. రానున్న చంద్రబాబు ప్రభుత్వంలో హార్బర్‌ను సకల వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, కావలి ఎంఎల్ఎగా తనను గెలిపించాలన్నారు. ఆత్మీయ అభినందనకు విచ్చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకార నేతలు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం కారణంగా ఆక్వా రంగానికి కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. మత్స్యకారుల జీవితాలు తారుమారు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావ్యకృష్ణారెడ్డిని ఎంఎల్ఎ చేసుకొనేందుకు తామంతా స్వచ్ఛందంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కావ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి మెంబర్ సోమయ్యగారి రమణ, బోగోలు మండల బిసిసెల్ నాయకులు వావిల శ్రీనివాసులు, కుర్రు కొండయ్య, కడియాల గోవింద్, చిన్నంగారి శేఖర్, ప్రళయకావేరి మస్తాన్, వావిల చిన వెంకటేశ్వర్లు, కోడూరు రామారావు, చిన్ని బాబు, వావిల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కావ్యకృష్ణారెడ్డి

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ


మాట్లాడుతున్న డాక్టర్ శివకల్పన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో 79 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు 59 అంగన్‌వాడీ కేంద్రాలకు 6 కళాశాలకు ఈ మాత్రలు పంపిణీ చేసినట్లు గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ఉదయగిరి బీ.సీ. కాలనీ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో వైద్యాధికారిణి ఎం.శివకల్పన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు చదివే 1సం నుండి 19 సంవత్సరాల బాల బాలికలకు మధ్యాహ్న భోజన అనంతరం ఈ మాత్రలను పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. నులిపురుగుల ద్వారా వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తూ, ప్రతి విద్యార్థి సంవత్సరంలో రెండుసార్లు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని లేకపోతే శరీరంలో నులి పురుగులు కొంకి పురుగులు బద్దెపురుగులు ఏలిక పాములు చేరి ప్రాణాంతకారంగా మారుతాయని వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య వైద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.కె.సర్దార్, ఉపాధ్యాయులు ఫయాజ్, ఆరోగ్య సిబ్బంది రామారావు, శ్రీనివాసులు, రబ్బాని, ఎఎన్ఎం నూర్జహాన్, ఆశా కార్యకర్త అంకమ్మ పాల్గొన్నారు.


ఎంపిడిఒ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులతో నులిపురుగుల నివారణ మాత్రలను శుక్రవారం డీ వార్మింగ్ డే, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దళితవాడలో విద్యార్థులతో నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్‌బెండజోల్ మింగించారు. ఈ సందర్భంగా మండలాధికారులు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రధానంగా నులిపురుగుల సమస్య అపరిశుభ్రత పౌష్టికాహార లోపం కారణంగా వస్తుందని ప్రతి విద్యార్థి టాయిలెట్స్‌కు వెళ్లినప్పుడు, ఆటలాడుతున్నప్పుడు తమ చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, ఆ విధంగా పరిశుభ్రంగా ఉండకపోతే కడుపులో నులిపురుగులు చేరి రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం ఏర్పడుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఎస్‌డి హుస్సేనీ కలీం, రామకృష్ణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


సీతారామపురంలో...

ప్రజాశక్తి-సీతారామపురం : జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలందరికీ ఆల్బెండజోలు టాబ్లెట్స్ మింగించడం జరిగిందని వైద్యాధికారిణి ఎ.స్వప్న పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండాజోలు ట్యాబ్లెట్లను నమిలించి మింగిచడం జరిగిందన్నారు. ముందుగా విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి, డీ వార్మింగ్ గురించి వివరించామన్నారు. కార్యక్రమంలో కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ షేక్.షాహిదా, స్కూల్ ప్రిన్సిపాల్ షేక్.షాహీదా, హెచ్ఇఒ మజీద్, సూపర్‌వైజర్ రియాజ్, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం.గోవిందయ్య (1) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాత ఊరు 4వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్‌లో పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహశీల్దారు కె.నగేష్, ఎంపిడిఒ ఎ వి మోహన్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్స్ హెచ్‌ఎంలు వి సుబ్బారావు, శేషమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఆల్‌బైండోజల్ ట్యాబ్లెట్లను కోవూరుపల్లి ప్రాథమిక వైద్య అధికారిణి జి.హారిక అందజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


బిట్రగుంటలో..



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ నులిపురుగులు దినోత్సవం సందర్భంగా కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ వంశీ విద్యార్థులకు అల్బెండెజోల్ 400 ఎంజి మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా 6నెలలకు ఒకసారి మాత్రలు తీసుకోవాలని దాని వల్ల కలిగే ప్రయోజనాలు రక్తహీనత నివారణ, పరాన్నజీవులు నశించడం, కడుపునొప్పి రాకుండా ఉండడం, చదువులో, ఆటలలో ఏకాగ్రత పెరగడము, ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి జావీద్ పాల్గొన్నారు.



రూ. 11లక్షల బీమా అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని పోస్టాఫీసులో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకుని దురదృష్టవశాత్తు మరణించిన బి.సాయి అఖిల్‌కుమార్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డికి తపాలాశాఖ రూ.11లక్షల బీమా మొత్తాన్ని చెల్లించింది. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎఎస్‌పి అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తపాలా చేసుకుంటే పాపన్న సమయంలో అండగా ఉంటుందని ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు రెండు సంవత్సరాల క్రితం రూ.10లక్షల తపాలా జీవిత బీమా చేసి గత ఏప్రిల్‌లో మరణించడం జరిగింది. ఆ కారణంగా బీమా మొత్తం బోనస్తో కలిపి ఆసరాగా తపాలా శాఖ చెల్లించినందున తపాలా శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్‌పిఎం వెంకటరమణ, ఖాజావలీ పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సీతారామపురం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాలైన సీతారామపురం ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్ సెంటర్లను శుక్రవారం మండల ఎంఇఒ ఎస్‌కె.మస్తాన్‌వలీ, ఎంపిడిఒ అబ్దుల్ కలాంఆజాద్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్, సిఆర్‌పి కులారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో 35వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అందరి బాధ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంవిఐ అధికారి రాములు మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ కరీమున్నీసా మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఆర్‌టిసి తరపున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంవిఐ అధికారి రాములు

దాతృత్వం చాటుకున్న ఎంఎల్ఎ మేకపాటి

- తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ.లక్ష సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటన సందర్భంగా పలువురు బాధితులకు సొంత నిధులతో ఆర్థికసాయం అందజేసిన ఎంఎల్ఎ మేకపాటి విజయీభవ యాత్రలోనూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. మండలంలోని వెన్నవాడ గ్రామంలో విజయీభవ యాత్రలో భాగంగా పర్యటిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన వెలచర్ల లాస్య, నేహాశ్రీల ఆర్థిక పరిస్థితిని వివరించారు. దాంతో వెంటనే స్పందించిన ఎంఎల్ఎ వారిద్దరికి చెరొక రూ.50వేల వంతున రూ.లక్ష ఆర్థికసాయం చెక్కును అందజేశారు. బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని వారిని ప్రోత్సహించారు. చిన్నారుల విషయం తెలిపిన వెంటనే స్పందించి సొంత నిధులతో ఆర్థికసాయాన్ని అందజేసిన ఎంఎల్ఎ మేకపాటి దాతృత్వానికి పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.


చిన్నారికి చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

మహారాజ శ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

D.O.P. No.28 OF 2022

వళ్ళం కల్పన మేరీ @ బందీల కల్పన **...పిటీషనర్**
V/s
వళ్ళం విజయ్ కుమార్ **...రెస్పాండెంట్**
S/o. ఏసుదాస్,
హరనాధపురం వీధి, నెల్లూరు సిటీ.

పై నెంబరులోని పిటిషనర్, రెస్పాండెంట్ నుండి విడాకులు కోరుచు పై నెంబరు పిటీషన్ దాఖలు చేసినందున రెస్పాండెంట్ నోటీసుకు గాను తేది 02-04-2024న వాయిదా వేసియున్నారు. కావున పై పిటీషన్ విషయమై రెస్పాండెంటుకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకోవలసినది. **లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.**

ఇట్లు
K.వెంకటేశ్వర్లు,
పిటిషనర్ తరపున న్యాయవాది, గూడూరు.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A.No. 1291 / 2022
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – పిటిషనరు
Vs
వేళ్ళ రమేష్ బాబు,
వగైరాలు – రెస్పాండెంట్లు

నోటీసు

టు,
R1. వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
R2. వేళ్ళ లక్ష్మీ ప్రీతి, తండ్రి **రమేష్ బాబు,**
R3. వేళ్ళ వెంకట రాజేష్ బాబు, తండ్రి **ప్రసాద్ రావు**
R1 to R3 ల నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్ నందు రెస్పాండెంట్లు 2 మరియు 3 లను సదరు దావా నందు 2 మరియు 3వ ప్రతివాదులుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన సదరు I.A.No.1291 / 2022 in O.S.No.775/2022 నందు మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు **యం.మల్లికార్జున రావు**
10-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A.No. 1292 / 2022
I.A.No. 767 / 2022
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – పిటిషనరు
Vs
వేళ్ళ రమేష్ బాబు,
వగైరాలు – రెస్పాండెంట్లు

నోటీసు

టు,
R1. వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
R2. వేళ్ళ లక్ష్మీ ప్రీతి, తండ్రి **రమేష్ బాబు,**
R3. వేళ్ళ వెంకట రాజేష్ బాబు, తండ్రి **ప్రసాద్ రావు**
R1 to R3 ల నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు I.A.No. 767 / 2022 in O.S.No.775/2022 నందు రెస్పాండెంట్లు 2 మరియు 3 లను, 2 మరియు 3వ రెస్పాండెంట్లుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన I.A.No.1292 / 2022 in I.A.No.767/2022 in O.S.No.775/2022 నందు మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు **యం.మల్లికార్జున రావు**
10-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

ఆశా కార్యకర్తల వినూత్న నిరసన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆశా వర్కర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులు వైఖరిని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆశా వర్కర్ల యూని యన్ నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల పోలీసు లు వ్యవహరించిన తీరు అప్ర జాస్వామిక వైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు. ఆశా వర్కర్లు కనీస వేతనం, సెల వులు, మెటర్నిటీ లీవులు, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, పనిభారం తగ్గించాలని తదితర కోర్కెలతో కొంతకాలంగా తాము ఆం దోళన చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ప్రశాంతంగా ధర్నాకు వస్తున్న ఉద్యోగులను అరెస్టు చేసి శాంతిభద్రతల సమస్య గా చేయడం సరైంది కాదని విమర్శించారు. ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని అంగన్‌వా డీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఖండించింది ఆశా వర్కర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల స మస్యల పరిష్కారానికి చలో విజయవాడ కార్యక్రమంలో పా ల్గొన్న ఆశా కార్యకర్తలని మగ పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని ఆరోపించా రు. వందల కిలోమీటర్లు బస్సు లెక్కించి టిఫిన్లు పెట్టకుండా వాళ్ళ చెప్పలేని బాత్రూం ఇ బ్బందులకు బయటపడి చెప్పి నా పట్టించుకోక పోవడాన్ని దుయ్యబట్టారు. 70, 80 మంది ని ఒకే బస్సులో కుక్కి మహి ళా పోలీసులతో కాకుండా మగ పోలీసులను ఏర్పాటు చే యడం అమానుషం అన్నారు. సమస్యలు సాధించుకునే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధు సూదనమ్మ, వరిగొండ సిహెచ్ అధ్యక్షురాలు రేణుకమ్మ, హేమ, విజయమ్మ, సుశీల, మాధవి, కోడూరు సిహెచ్ విజయమ్మ, వజ్రమ్మ శిల్ప, సిఐటియు గౌరవాధ్యక్షులు వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు పరశురామయ్య, ఈపూరు లక్ష్మయ్య పాల్గొన్నారు.



నల్లరిబ్బన్‌లతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు



పేదల సమస్యలను పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మూడు నెలలు ఆగండి.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.. సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం చూపి పేదల ఇంటి కల పొంగూరు నారాయణ నెరవేరుస్తారని ఆయన సతీమణి రమాదేవి ప్రజలకు హామీ ఇచ్చారు.నెల్లూరు నగరం 39వ డివిజన్లో బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం ఆమె నిర్వహించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ...సమస్యలు తెలుసుకుంటున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఒక్కొక్కరి దగ్గరి నుంచి ఒక్కో రకమైన అనూహ్య స్పందన వస్తుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి నిరుపేద సొంతింటి కల తీర్చాలన్న లక్ష్యంతో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఎంతో నాణ్యమైన ఇళ్లను కట్టించారన్నారు. వాటిని లబ్ధిదారులకి ఇచ్చే సమయానికి ఎలక్షన్ కోడ్ రావడంతో వాటిని ఇవ్వలేకపోయారన్నారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వాటిని గాలికొదిలేసిందని ఆరోపించారు. ఆ ఇళ్లు ఇచ్చేస్తే...ఎక్కడ తెలుగుదేశం పార్టీకి, నారాయణకి మంచి పేరు వచ్చేస్తుందోనన్న భయంతోనే ఆపేశారన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ..కేవలం ఈ మూడు నెలలు మాత్రం ఓపిక పట్టండని.. లబ్ధిదారులందరికి ఇళ్లు ఇచ్చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్, జనరల్ సెక్రటరీ సుజనా, యూనిట్ ఇన్‌ఛార్జి గోపిక, పిట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

వ్యాపారస్తులకి జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం నగరంలోని స్టోన్ హౌస్ పేట, రేబాల వారి వీధి, సింహపురి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ , తదితర ప్రాంతాల్లో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వ్యాపారస్తులు తమకు చెప్పారన్నారు. మరో రెండు నెలలు ఓపిక పట్టాలని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వారికి భరోసా కల్పించారు . కరోనా సమయంలో వ్యాపారస్తులు పడ్డ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తొలుత వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీల గురించి వారికి వివరించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, డివిజన్ ఇన్‌ఛార్జ్ రాము, నగర ప్రధాన కార్యదర్శి కాంతర్, కరీం, నగర నాయకులు అజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నగర కార్యదర్శిగా సాయిమోహన్

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆమోదంతో నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు శుక్రవారం నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శిగా పారంజి సాయి మోహన్‌ను నియమించారు. జనసేన జిల్లా కార్యాలయంలో సాయిమోహన్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ నగరంలోని 46, 47, 48, 49 డివిజన్ల పరిధిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అందరినీ కలుపుకొని పోయి జనసేన జెండా రెపరెపలాడేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కషి చేయాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ అలియా, జీవన్ అలహరి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిఒక్కరూ మొక్కలు నాటండి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్


ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ విద్యార్థులు ముత్తుకూరు మండలంలోని జంగాల కండ్రిగ గ్రామంలో 9 నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గ్రామాలలోని ఇంటింటి ఆరోగ్య సర్వే పరిశుభ్రత గురించి మొక్కలు నాటడం మొదలగు కార్యక్రమాలను నిర్వహిం చడంలో భాగంగా శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి .పుల్లయ్య ఎన్.ఎస్.ఎస్ . ప్రోగ్రాం ఆఫీసర్ కె.అంకయ్య, వర్మ, సునీల్ కుమార్, గ్రామ సర్పంచ్ గ్రామ హెల్త్ సెక్రటరీ పాల్గొన్నారు. మొదటి రోజు విద్యార్థులకు విద్య వ్యాసం పై అవగాహన, గ్రామ పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రోగ్రాం ఆఫీసర్ కాలేజీ ప్రిన్సిపల్, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు గ్రామం లో పోలేరమ్మ ఆలయంలో గుర్తు తెలియని దుండగలు అర్ధరాత్రి సమయంలో చొరబడి ఉండిని ఎత్తుకెళ్లారు. రోడ్డు పక్కనే ఉన్నటువంటి ఈ ఆలయంలో గేటు తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి హుండీని సైతం తీసుకెళ్లారు. స్థానిక ఆలయ అర్చకులు యథావిధిగా పూజ చేసేందుకు వచ్చి చూడగా గేటు తాళం పగలగొట్టి ఉండడం చూసి స్థానికులకు తెలియజేశారు. అదే విధంగా తోటల చెరువుపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో చోరీ చేసేందుకు గేటు తాళం పగలగొట్టి గర్భగుడిలోకి అడుగుపెట్టే సమయంలో ఏదో అలికిడి వచ్చినట్టు ఉండ డంతో అక్కడనుండి పోయినట్లు తెలుస్తుంది.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ


ఇందుకూరుపేటలో...

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ది గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కె.రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ నాగరాజు విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పిల్లలు తమ భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఈ వయసు నుంచే పరిసరాల శుభ్రతతో పాటు శారీరిక శుభ్రత గూర్చి తెలియజేయడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రోజారాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె.గౌస్‌బాషా, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్‌కె బాబు, డివిజన్ ఇన్‌ఛార్జి యు.విజయ్ కుమార్, ఈసీ మెంబర్లు జె వెంకట రమణయ్య, ఎం.శ్రీనివాసులు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-సంగం : మర్రిపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులి పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నివారణా మందులు పంపిణీ చేశారు. మండలంలో 7200మంది పిల్లలకు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వరికుంటపాడులో...

ప్రజాశక్తి-వరికుంటపాడు : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (డీ వార్మింగ్) సందర్భంగా మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు 96శాతం మందికి వైద్య ఆరోగ్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వైద్యాధికారిణి కరిష్మా పేర్కొన్నారు. ఆమె శుక్రవారం వరికుంటపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎంపిడిఒ శ్రీదేవి, ఎంఇఒ షావుద్దీన్‌లతో కలిసి విద్యార్థులకు మాత్రమే మింగించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో 3601మంది విద్యార్థులకు మాత్రలు మింగించాల్సి ఉండగా వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ సిబ్బంది 3458 మంది విద్యార్థులకు మాత్రమే జరిగిందన్నారు. పిహెచ్ఎం సుశీలమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని చెరువులో ఆక్రమణలను తొలగించాలని బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండలం కోవూరు పల్లి గ్రామం కింద ఉన్న చెరువు ఆక్రమణపై శు క్రవారం తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి బోగోలు మండలం టిడిపి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ బోగోలు మండలంలో కోవూరుపల్లి గ్రామం కింద ఉన్న చెరువును ఆక్రమించి ఇష్టానుసారంగా లేఅవుట్లు వేసి భూములను అమ్మేసుకుంటున్నారని తెలిపారు. చెరువులను ఆక్రమించడం కారణంగా చెరువు విస్తీర్ణం తగ్గి చెరువుపై ఆధారపడి పండిస్తున్న రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి, ఎన్.రంగయ్య, ఎన్.భాస్కర్, కోరుపల్లి గ్రామం రైతులు, టిడిపి నాయకులు తదితరులున్నారు.


వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు